# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం । 4 । మార్చి । 2025 । పేజీలు: 4




2

శ్రీ మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ

## కళ్యాణ మహోత్సవం



# కస్టమ్స్ మిల్లింగ్ రైస్ సేకరణ త్వరగా జరగాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3.** సోమవారం పౌర సరఫరాల అధికారులతో తన ఛాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2023-24 రబీ, 2024-25 ఖరీఫ్ కాలమునకు సంబంధించిన సి.ఏం.ఆర్. సేకరణకు మిల్లులను తనిఖీ చేయాలనీ అన్నారు. సహాయ పౌరసరఫరాల అధికారులు, ఎన్ ఫోర్స్ డిప్యూటీ తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి సి.ఏం.ఆర్. సేకరణకు మిలర్లపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. క్షేత్ర స్థాయి సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలని, అలసత్వం ప్రదర్శించిన వారిపై చర్యలు చేపట్టాలని అన్నారు. సి.ఏం.ఆర్. సరఫరా చేయని మిల్లుల యజమానులకు నోటీసులు జారీచేయాలని తెలిపారు. 2023-24 రబీ సీజన్లో 122064 టన్నుల డెలివరీ చేసి 58 శాతం పూర్తి చేసినారని, 94,295 టన్నుల సి.ఏం.ఆర్. ను మార్చి 17 నాటికి వంట శాతం పూర్తి చేయాలని తెలిపారు. అదేవిధంగా 2024-25 ఖరీఫ్ సి.ఏం.ఆర్. సేకరణకు సంబంధించి ఏర్పాట్లు చేయాలనీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం ప్రకారం ఫిలిప్పీన్స్ దేశానికి ఎగుమతి చేయవలసిన బియ్యాన్ని జిల్లా టార్గెట్ 3 వేల టన్నుల త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, తదితరులు పాల్గొన్నారు.




# లక్ష్యంతో ముందుకు సాగాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు

**ధర్పల్లి (ప్రజా జ్యోతి) 3 మార్చి** ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో ముందుకు సాగినప్పుడే ఏ రంగంలోనైనా విజయం సాధిస్తారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు అన్నారు మండల కేంద్రంలోని సోమవారం రోజు సాయంత్రం లిటిల్ హార్ట్స్ హై స్కూల్ నిర్వహించిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు( ఫేర్వెల్ పార్టీ) కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి వరకు ఓకే పాఠశాలలో విద్యార్థులు కలిసి చదవటం ఒక మధుర జ్ఞాపకం అని ఆయన గుర్తు చేశారు కళాశాల విషయానికి వచ్చేసరికి ఎవరి దారిలో వారు ప్రయాణించవలసి ఉంటుందని అన్నారు ఎవరు ఎక్కడ చదివిన తల్లిదండ్రులతో పాటు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు సూచించారు గ్రామీణ ప్రాంతంలో పాఠశాల నెలకొల్పిన

..మిగతా 2లో

# అటవీప్రాంతంలో చెలరేగిన మంటలు



నాగిరెడ్డిపేట్,మార్చి3(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూర్ గ్రామ శివారులోని అటవీప్రాంతంలో సోమవారం ఆకస్మాత్తుగా అడవిలో మంటలు వ్యాపించాయి.ఈ అగ్నిప్రమాదం సంభవించి వందలాది ఎకరాల్లో గల అటవీలోని చెట్లు చాలావరకు క కాలిపోయినాయి.సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకొని మంటలు ఆర్పి వేస్తున్నట్లు ఎఫ్ఆర్వో వాసుదేవరావు తెలిపారు.అయితే పశువులను, మూగ జీవాలను మేపడానికి అటవీ ప్రాంతంలోకి వచ్చిన వ్యక్తులు సిగరెట్, బీడీలను కాల్చివేయడంతో ఈ సంఘటన జరిగి ఉండవచ్చ లేదా ఎవరైనా కావాల్సి మంటలు వేసి వెళ్లిపోతున్నారా?వివరాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు

బీరప్ప పండుగలో పాల్గొన్న

## జుక్కల్ మాజీ ఎమ్మెల్యే షిండే

2

# పెద్ద ఎక్లరాలో వైభవంగా బీరప్ప పండుగ



ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 03 మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లరా గ్రామములో బీరప్పలయంలో సోమవారం బీరప్ప పండుగను కురుమ సోదరులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం నుండి కుటుంబ సమేతంగా ఊరేగింపుగా నైవేద్యాలు తీసుకువచ్చి ఆలయంలో బీరప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. బీరప్ప పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బీరప్ప పండుగ వేడుకల్లో గ్రామ నికి చెందిన మద్నూర్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ బీరప్ప మందిరానికి లక్ష రూపాయలతో ఫెన్సింగ్ వేయించిన సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ పటేల్ ను మరియు మాజీ సొసైటీ చైర్మన్ పండిత్ రావ్ పటేల్ ను కురుమ సోదరులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పటేల్ మెరిగే వార్ పండరి కురుమ సోదరులు వున్నారు.



## క్యాన్సర్ బాధితురాలికి సకాలంలో ఓ పాజిటివ్ రక్తం అందజేత

**ఆరవసారి రక్తదానం చేసిన మురికి వంశీకృష్ణ.**

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు.**

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3. కామారెడ్డి జిల్లా ముత్యంపేట్ గ్రామానికి చెందిన మంగళపల్లి విజయ (51) క్యాన్సర్ వ్యాధితో హైదరాబాద్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నడంతో వారికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో వెంటనే స్పందించి మురికి వంశీకృష్ణ సహకారంతో ఓ పాజిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మహిళకు సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణదాతగా నిలిచి ఆరవసారి రక్తదానం చేసిన మురికి వంశీకృష్ణ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ తరఫున అభినందనలు తెలియజేశారు. ప్రతిరోజు చాలామంది వివిధ చికిత్సల నిమిత్తమై రక్తం కావాలని ప్రార్థించడం జరుగుతుందని వారికి కావలసిన రక్తాన్ని సకాలంలో అందజేయాలంటే రక్తదాతలు ముందుకు రావాలి రక్తదానం చేయాలనుకున్నవారు వారి యొక్క వివరాలను 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.

## లక్ష్యంతో ముందుకు సాగాలి

**మొదటి పేజీ తరువాయి...**

లిటిల్ హార్ట్స్ పాఠశాల యాజమాన్యం ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దిందని ఆయన అన్నారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తుందని ఆయన గుర్తు చేశారు పాఠశాల యాజమాన్యం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని విలువలతో కూడిన విద్యను అందించడం అభినందించదగ్గ విషయమని పొగిడారు పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం వెనక ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర కూడా ఉందని అన్నారు పాఠశాల పై నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమను ఇంతకాలం ఆదరించడం సంతోషకరమని అన్నారు విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మునుముందు కూడా వారి ఆశయాలకు అనుగుణంగా మంచి విద్యను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాధన డైరెక్టర్లు లాబిశెట్టి మహేష్ అంకం గంగా నరసయ్య ప్రశాంత్ అతిథులుగ వీజన్ పాఠశాల ప్రిన్సిపల్ సతీష్ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ మల్లికార్జున స్వామి,రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

రామారెడ్డి మార్చ్ 03 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవము అంగరంగ వైభవంగా చూడముచ్చటగా జరిపించారు. ఈ యొక్క వేడుకలు మూడవ వార్షికోత్సవము ఉన్నందున శ్రీ మల్లికార్జున స్వామి, రేణుక ఎల్లమ్మ దేవి కళ్యాణం, అన్న ప్రసాదము, అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మల్లన్న దేవుని దర్శనం చేసుకుని తెలంగాణ రాష్ట్రము ఎల్లారెడ్డి నియోజకవర్గం సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఉండాలని దేవుని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు శ్రీ కాలభైరవ స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పడిగెల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం లింగం, గొల్లపల్లి గ్రామ మలిదశ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రెడ్డి మల్లేష్ ,మల్లేష్ ,కృష్ణ యాదవ్ , నరేష్ సుమన్ ,మహేష్ ,కిషన్ ,ధర్మపురి,గ్రామ ప్రజలు యాదవ సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది.

## బీరప్ప పండుగలో పాల్గొన్న జుక్కల్ మాజీ ఎమ్మెల్యే షిండే



ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఫిబ్రవరి 03 మద్నూర్ మండలంలోని పెద్ద ఎక్లరా గ్రామ బీరప్ప ఆలయంలో సోమవారం బీరప్ప పండుగను కురుమ సోదరులు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం నుండి కుటుంబ సమేతంగా ఊరేగింపుగా నైవేద్యాలు తీసుకువచ్చి ఆలయంలో బీరప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు బీరప్ప పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బీరప్ప పండుగ వేడుకల్లో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే షిండే పాలుగొన్నారు. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ను గ్రామ కురుమ సోదరులు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎక్లరా గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు సోమన్న వాలంకే రాకేష్, ప్రభాకర్, మిథున్, మరోతి కురుమ సోదరులు తదితరులు పాలుగొన్నారు.

## కామారెడ్డి బస్టాండులో ఇంటర్, డిగ్రీ, పీజీ సర్టిఫికెట్స్ వర్జినల్

# పోయినవి

**ఎవరికైనా కనిపిస్తే 9550555326 ఈ ఫోన్ నెంబర్కు సమాచారం ఇవ్వండి 5000 బహుమతి ఇవ్వబడును**

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3. కామారెడ్డి కొత్త బస్టాండ్ లో సోమవారం మధ్యాహ్నం 1:30 గంటలకు అసుభ వాసవి, (తండ్రి) గంగాధర్ తనకు సంబంధించిన ఎస్ఎస్సి, ఇంటర్, డిగ్రీ, పీజీ సర్టిఫికెట్స్ వర్జినల్ కామారెడ్డి బస్టాండులో 03, 03, 2025 తేదీన పోవడం జరిగిందనీ కావున దయచేసి ఎవరికైనా దొరికినచో ఈ యొక్క నెంబర్కు 9493 143 757. లేదా 9550555326 సమాచారం ఇవ్వాలని కామారెడ్డి వాసులకు, ఇతర గ్రామాల ప్రజలకు మనవి చేస్తున్నట్లు అశుభ భవాని తెలిపారు.

# గంగమ్మ వాగు పనులు త్వరగా పూర్తి చేయండి

## బిఆర్ఎస్ నేతలు వినతి పత్రం అందజేత



**రామారెడ్డి మార్చ్ 03 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈ.ఈ, కార్యాలానికి వెళ్లారు. ఈఈ లీవ్ లో ఉన్నందున చరవాణి ద్వారా మాట్లాడడం జరిగింది. వచ్చే సీజన్ వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా కేంద్రానికి బ్రిడ్జి వారధిగా ఉన్నందున సుమారు 20 గ్రామాల ప్రజలు ఈ బ్రిడ్జి పై నుండి కామారెడ్డి జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తము రాకపోకలు సాగిస్తారు. వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందిగా మారుతుంది. రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున వర్షాకాలము మొదలు కాక ముందే బ్రిడ్జి నిర్మాణం పూర్తిగా చేపట్టి అందుబాటులోకి తేవాలని కోరడం జరిగినది.డి ఎ ఓ సంతోషి ,కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు, కాలభైరవ స్వామి టెంపుల్ మాజీ చైర్మన్,రామారెడ్డి ఆర్యవైశ్య సత్రం అధ్యక్షులు గంజి సతీష్ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పడిగేల శ్రీనివాస్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మలిదశ ఉద్యమకారుడు జంగం లింగం, రాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3.** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్పు గంప గోవర్ధన్ అన్నారు. సోమవారం ఆయన స్వగృహంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలు, మోసాలపై బీఆర్ఎస్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలి కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రతి హామీని అమలు చేసే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. మహిళలను, రైతులను, కూలీలను, కార్మికులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ కి ఉంది అన్నారు. మోసం చేసిన చరిత్ర కాంగ్రెస్ ది అని మాజీ ప్రభుత్వ విప్ గంప కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిన ఘనత కేసీఆర్



అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలపై కెసిఆర్ కేటీఆర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేసి మరోసారి కెసిఆర్ ని ముఖ్యమంత్రిని చేసే వరకు పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పిప్పిరి ఆంజనేయులు, మాజీ ఎంపీపీ పసుల బాలమణి, గంద్ర మధుసూదన్ రావు పార్టీ అధికార ప్రతినిధులు ఉత్తునూరు బలవంతరావు, గైని శ్రీనివాస్ గౌడ్, భాను ప్రసాద్, బాలచంద్రం, కృష్ణమూర్తి, నీరడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మాచారెడ్డి పిహెచ్‌సిలో 21 మంది గర్భిణులకు వైద్య పరీక్షలు



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి (మాచరెడ్డి) మార్చ్ 3.** మాచారెడ్డి ప్రథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అమ్మవారి కార్యక్రమం నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆదర్శ తెలిపారు. ఆయన మాట్లాడుతూ 21 మంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి. అవసరమైన మహిళలకు రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం అయ్యేలా అవగాహన కల్పించారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. విహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.



## డబ్బులు కట్టి మోసపోయిన యువకుడు

### మాచరెడ్డి మండలంలో ఘటన

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3.** మిత్రుడు పంపిన లింకు డబ్బులు కట్టి మోసపోయిన కామారెడ్డి జిల్లాలోని మాచరెడ్డి మండల యువకుడు. మాచారెడ్డి ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలం సర్దాపూర్ తండాకు చెందిన నునావత్ దేవేందర్ తనకు తెలిసిన ఫ్రెండ్ ద్వారా వాట్సాప్ గ్రూప్ లో ఒక లింకు రాగా అట్టి లింకు ద్వారా ఇన్వెస్ట్ చేస్తే డబ్బులు ఎక్కువ వస్తాయని చెప్పగా ఫిర్యాదుదారుడు తేదీ 22/12/24 నాడు అట్టి లింకు ద్వారా వచ్చిన నెంబర్కు మొత్తం డబ్బులు 1,23,910 రూపాయలను పంపినాడు తర్వాత తను మోసపోయినాడని తెలిసినాక 1930 కు ఫిర్యాదు చేసినాడనీ, అనంతరం మాచారెడ్డి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందని ఎస్సై మాచారెడ్డి తెలిపినారు.



## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, మున్సిపల్ వార్డుల్లో పారిశుధ్య కార్యక్రమాలు, మున్సిపల్ రోడ్లు ఆక్రమణ, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (52) ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న అర్జీలపై చర్యలు చేపట్టి దరఖాస్తు దారునికి సమాచారం అందించాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా పల్గుణ శుద్ధి చతుర్థి సంత చతుర్థి ప్రతి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పశ్చిమ హౌసింగ్ బోర్డు కాలనీ లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రంలో సోమవారం వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు యజ్ఞం సంపత్ కుమార్ శర్మ, రమాకాంత్ శర్మ, పవన్ శర్మ, వంశి శర్మ, అరవింద్ , భరద్వాజ్, సతీష్ పాండే, సందీప్ పాండే, రమేష్ జోష్, సేనాపతి, సంజీవరావు ఆధ్వర్యంలో పల్గుణ శుద్ధి చతుర్థి సంత చతుర్థినీ ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం ఇదే రోజున ఈ పుత్ర కామేష్టి సత్యసంతాన పూజ గత 15 సంవత్సరాలుగా ఆన వాయితిగా వస్తుందని, ఈ వ్రతం వల్ల చాలామంది దంపతులు సంతానాన్ని పొందుతున్నట్లుగా విశేష ప్రాచుర్యం ఉందని. ఈరోజు కూడా 121 మంది దంపతులచే పుత్ర కామేష్టి వ్రతంలో పాల్గొనడం జరిగిందని వేద పండితులు బ్రహ్మశ్రీ గంగవరం ఆంజనేయ శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సుతారి అంజయ్య, ప్రధాన కార్యదర్శి బొంబోతుల రవీందర్ గౌడ్, కోశాధికారి విశ్వంగుప్త కార్యవర్గ సభ్యులు మరియు భవాని గ్రహ మండలేశ్వర సేవా కమిటీ బృందం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 3. బీసీ విద్యార్థి సంఘం,టీజేఎస్ ఆధ్వర్యంలో నోడల్ అధికారి షేఖ్ సలాం కి వినతిపత్రం అందజేసిన టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థులకు తగిన మౌళిక వసతులు కల్పించాలని అన్నారు.పరీక్ష కేంద్రంలో వేసవి కాలం దృష్ట్యా మంచి నీళ్ల సౌకర్యం కల్పించి అదే విధంగా ప్రతీ తరగతి గదిలో ఫ్యాన్స్ ఉండే విధంగా చూడాలన్నారు. పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం కలగ కుండా సంబంధిత అధికారులతో మాట్లాడాలని,పరీక్ష కేంద్రాల్లో ఎలాంటి అవంతరాలు జరగకుండా మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కోరారు.



## సమయపాలన పాటించని బిపిఎం!

(ప్రజా జ్యోతి) మార్చ్ 03, బీర్కూర్ పిల్లల పై ఆదర పడకుండా,58 సంవత్సరాలు పై బడిన తల్లి దండ్రులకు ఎంతో కొంత మేలు జరుగుతుందని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం, 500నుండి 2000 రూపాయలకు పెంచి ఉపాధి కల్పించారు. కామారెడ్డి జిల్లా, బీర్కూర్ మండల కేంద్రంలోని , బరంగి ఏడిగి గ్రామములో బి పి ఎం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు ఇదేమిటని అడిగితే నీ ఇష్టం వచ్చిన దగ్గర చెప్పుకో మని, పై నుంచి వంకర సమాధానం చెప్పడం, బి పి ఎం 2016కు బదులు 2000 రూపాయలు మాత్రమే పింఛన్దారులకు చేతిలో పెట్టడం వల్ల ప్రభుత్వ సొమ్ము పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని,ఫోన్ కూడ లేకపోవడముతో ఆఫీస్ ముందు పడి గాపులు కాస్తున్నారు .ముసలి, ముతకా, ఎండకు తాళలేక కళ్ళు తిరిగి పడిపోతున్నారు. బీ పీ ఎం సమయ పాలన పాటించాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీని పై వెంటనే సంబధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

